## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన డి ఎల్ పి ఓ



యాడికి, జూన్ 11(అనంత ప్రభ)
చెత్త నుండి సంపద కేంద్రాల ద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయం వస్తుందని డివిజనల్ పంచాయతీ అధికారి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం యాడికి గ్రామపంచాయతీ లోని చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ మాట్లాడుతూ చెత్త సంపద కేంద్రాల ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించాలన్నారు. పారిశుద్ధ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాడికి సర్పంచ్ పందు అనురాధ, ఎంపీడీవో వీర్రాజు, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మేంద్ర కుమార్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



యాడికి, జూన్ 11(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయములో బుధవారం జ్యేష్ట పౌర్ణమి సందర్భంగా శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ నూతన వస్త్రాల పంపిణీ పంచామృతాభిషేకం లలితా సహస్రనామావళి మణిద్వీప వర్ణన భక్తి పాటలు మహా మంగళహారతి మొదలైన కార్యక్రమాలు శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు

## శీ వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



యాడికి, జూన్ 11 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో జేష్ట పౌర్ణమి సందర్భంగా ప్రతి పౌర్ణమి లాగే శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన అనంతరం 11మంది దంపతుల చేత శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. పూజాది కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, జూన్ 11(అనంత ప్రభ)
యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. రామరాజు వర్ధంతి సందర్భంగా వీరి సతీమణి అశ్వర్థమ్మ మనవరాలు డి రమ్య జ్యోతిముని మనవరాలు తదితర కుటుంబ సభ్యులతో కలసి ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ పరిమి కృష్ణవేణి మరియు ఆశ్రమంలోని వృద్ధులు రామరాజు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల్ చెరువు హెల్త్ అసిస్టెంట్ సుమతి దేవి పాల్గొన్నారు

## ఒకే రోజు రెండు జిల్లాల్లో అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



యాడికి, జూన్ 11(అనంత ప్రభ)
అనంతపురం జిల్లా పెద్దపప్పూరు గ్రామంలో అమాలి పని చేసుకుంటూ తలారి సిద్ధప్ప అలియాస్ కట్టప్ప చనిపోగా, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓబులమ్మ కుమారుడు గంగన్న, పంచాయితీ కార్యదర్శి గంగ మహేశ్వర రెడ్డి, వీఆర్వో సుంకన్న కానిస్టేబుల్ ఉమ శంకర్ సిద్ధప్పతో పాటు పనిచేసిన కూలీలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని గొర్విమానుపల్లి గ్రామంలో మృతి చెందిన వృద్ధురాలికి కూడా అంత్యక్రియలు నిర్వహించారు, ఒకే రోజు రెండు జిల్లాలలో ఎవరూ లేని అనాధలకు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించడం వలన ఫౌండేషన్ వారిని పలువురు అభినందించారు

## ఆర్డిటిని పరిరక్షకుందాం పోస్టర్లు విడుదల.



ఉరవకొండ, జూన్ 11 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణము నందు ఆర్ అండ్ అతిథి గృహందగ్గర ఆర్డిటి ని పరిరక్షించుకుందాం పోస్టర్లను బుధవారం దళిత సంఘాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ ఫాదర్ ఫెర్రర్ 1969లో ఆర్డిటిని స్థాపించి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ వారి అభివృద్ధిని కాంక్షించి ఉచిత విద్య,వైద్యం,గృహ నిర్మాణం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాటర్ షెడ్డు నిర్మాణాలు,వికలాంగుల అభివృద్ధి కోసం స్పెషల్ స్కూల్ ఏర్పాటు చేసి, ప్రతి గ్రామానికి బడులు నిర్మించి పేద ప్రజల అభ్యున్నతికి పాటు పడ్డారని అటువంటి ఆర్ డి టి ఇప్పుడు కష్టాల్లో పడిందని దానిని మనమందరం కాపాడుకుందాం అన్నారు. ఈ నెల 19వ తేదీన భారీ ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మీనుగా గోపాల్ , రాజు, చాబాల సర్పంచ్ జగదీష్,వజ్రకరూరు బెంజిమాన్,లత్తవరం చంద్రశేఖర్,లాల్ ప్రసాద్,రేణుమాకుల పల్లి రమేష్,రాజశేఖర్, యల్లన్న,సోమశేఖర్, రాజేష్, ప్రసాద్ నాయక్,పృథ్వి, గణేష్,నింబగల్ రాము, మీనుగా రామాంజినేయులు,ధనుంజయ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ముగిసిన కిషోర్ వికాస్ శిక్షణ



ఉరవకొండ, జూన్ 10 (అనంతప్రభ)
ఉరవకొండ ఎస్ కె హై స్కూల్ నందు కిషోరి వికాసం వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమం మంగళవారంఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవిద్య యొక్క ప్రాముఖ్యత, ఆహారం పోషకాహారం, రుతుస్రావం ఆరోగ్యం వ్యక్తిగత పరిశుభ్రత, పునరుత్పత్తి ఆరోగ్యం, బాల్యవివాహాల దుష్ప్రభావాలు, బాలల హక్కుల రక్షణ మరియు ఫోక్సో చట్టం, మంచి స్పర్శ , చెడు స్పర్శ గురించి అవగాహన, రక్తహీనత మరియు దాని నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, నైపుణ్య అభివృద్ధి మరియు వృత్తి మార్గదర్శ కాలు, ఆన్లైన్ భద్రత మరియు సైబర్ నేరాలు, పొదుపు మరియు ఆర్థిక నిర్వహణ, బాలికలలో నాయకత్వం సాధికారత, శారీరక వ్యాయమాలు క్రీడలు మరియు పాటల ప్రాముఖ్యత, బాల్య వివాహాల దుష్ప్రభావాలు గురించి తెలియజేశారు. ఈ సమావేశానికి ఏసీడీపీఓ ఎల్లమ్మ , ఏపిఎం శివయ్య, నాయక్, సూపర్వైజర్ లు ఉమారాణి , విజయ కుమారి, రాజమ్మ, రబియా, తిరుపాల్ బాయి, అంగన్వాడీ టీచర్లు, కిషోరి బాలికలు, తల్లులు, పాల్గొన్నారు

## పెన్నహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కానుకల దోపిడీ

- దర్శనమార్గానికి అడ్డుకట్ట
- హుండీ కానుకలు.. హారతి పళ్లెం లోకి
- సీసీ ఫుటేజ్లు పనిచేయకుండా పూజారి కుట్ర
- శ్రీనారసింహుడి ఆదాయం తగ్గుముఖం



ఉరవకొండ, జూన్ 10 (అనంతప్రభ)
సుప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంపెన్నాహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుంటూ మొక్కులు చెల్లించుకుంటున్నారు అంతేకాకుండా వారు స్వామివారికి తోచిన విధంగా ముడుపులు సమర్పిస్తున్నారు. ఆ ముడుపులను అధికారులు పూజార్లు పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్వామివారిని నిత్యం దర్శించుకునే మార్గాన్నే అడ్డంగా ఏర్పాటు చేసి స్వామివారి సంపదను అక్కడ ఉన్న అధికారులు పూజారులు దోచుకుంటున్నారు. హుండీలో వేయాల్సిన సొమ్మును మంగళహారతిలో వేస్తూ స్వామివారి సంపదను కొల్లగొడుతున్నారు. రోజురోజుకు స్వామివారికి సంపాదన తగ్గుతుంది పూజారులకు అధికారులకు ఆస్తులు అంత-స్తులు సంపదలు పెరుగుతున్నాయి అని ఆ నరసింహుడు ఆరోపిస్తున్నాడు భక్తులు సమర్పించే కానుకలు ముడుపులను ప్రత్యేకంగా చిత్రీకరించేందుకు సీసీ ఫుటేజ్ లు లేకుండా నిత్యం దోపిడీకి పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిపై పై అధికారులు చర్యలు చేపట్టి దోపిడీకి పాల్పడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఇదిలా ఉంటే దేవస్థానంలో అన్నదానం సరిగా లేదంటూ భక్తులు బెంబేలెత్తుతున్నారు. దేవస్థానం పరిసరాల చుట్టూ రోజు రోజుకు పెరుగుతున్న అపరిశుభ్రత చెత్తాచెదారం భక్తులను ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉంది. కోనేరులలో పేరుకుపోతున్న చెత్తాచెదారాలు. దాతలు స్వామివారి మొక్కులు చెల్లించుకునేందుకు పెద్ద ఎత్తున భవనాలను ఏర్పాటు చేసి వాటి అవసరాలకు అనుగుణంగా బాడీగార్డ్ ఇచ్చే ఆ సంపదను స్వామివారికి విధంగా చూసుకోవాలంటూ అధికారులను భక్తులు కోరారు. అయితే ఆ భక్తుల కోరిన కోరికలను స్వామివారికి అందకుండా వారే సొంతం విలాసాలకు సొమ్మును ప్రోగు చేసుకుంటున్నారు. స్వామివారికి మొక్కుగా కొబ్బరికాయలను కొట్టేందుకు కూడా అనుకూలంగా లేని విధంగా రేట్లు దుబారాగా పెంచేసి భక్తులను కంగు తినేలా దోచుకుంటున్నారు. వీటన్నింటిపై పై అధికారులు చర్యలు చేపట్టి వారిని చట్టపరమైన ప్రభుత్వ చర్యలను తీసుకొని వారిని శిక్షించాలంటూ భక్తులు కోరుకుంటున్నారు. గత మే నెలలో జరిగిన రథోత్సవ వేడుకలను తిలకించేందుకు లక్షలలో భక్తులు కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాలే కాకుండా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి మొక్కలు తీర్చుకునేందుకు వచ్చి ఉన్నారు వారికి అనుగుణంగా సదుపాయాలు చేయలేని దుస్థితి దేవస్థానం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. పలువురు పత్రికా ప్రముఖులు దేవస్థానం అధికారులను బ్రహ్మోత్సవాలకు జరిగిన ఖర్చులు ఎంత అని అడగగా నిర్లక్ష్యంగా వారిపై దుర్భాషలాడుతూ సరైన సమాచారాన్ని ఇవ్వకుండా నెట్టి గెంటేశారు. దేవస్థానంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి నిత్యం దోపిడీ జరుగుతూనే ఉంది నిత్యసంపదకు దోపిడీ ఇలాంటి వాటిపై ఉన్న అధికారులు చర్యలు చేపట్టాలని భక్తులు ఆ నరసింహుని కోరుతున్నారు

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన మండల ఎంపీపీ హేమలత

- బిల్లుల సక్రమంగా అందుతున్నాయా
- ఇంతవరకు ఎన్ని రోజులు పని చేశారు
- ఉపాధి కూలీలతో ఎంపీపీ సుబ్బర హేమలత



ఆత్మకూరు, జూన్ 11 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలంలో బుధవారం రోజున మండల ఎంపీపీ. సుబ్బర హేమలత పంపునూరు వద్ద ఉపాధి హామీ పనులను పర్యవేక్షించారు. అక్కడ జరుగుతున్నటువంటి ఉపాధి హామీ పని ఎలా జరుగుతున్నది, పనికి తగ్గ బిల్లులు వస్తున్నాయా అనే తదితర అంశాలపై అరా తీశారు. ఉపాధి హామీ పనికి సంబంధించిన సమస్యలను ఉపాధి హామీ కూలీలు ఎంపీపీ దృష్టికి తీసుకువెళ్లారు. వారమంతా పని చేసినా కేవలం మూడు లేదా నాలుగు రోజులకే కూలి డబ్బులు ఇస్తున్నారని చాలా ఇబ్బందిగా ఉంది" అని ఉపాధిహామీ కూలీలు ఎంపీపీ సుబ్బర హేమలత ఎదుట వాపోయారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధి కూలీలతో మాట్లాడగా తమకు నాలుగు నెలలుగా వేతనాలు రాలేదని చేసిన పనులకు పే..స్లిప్పులు ఇవ్వడం లేదని గత ప్రభుత్వంలో అయితే తమకు ఎప్పటికప్పుడు చేసిన పనులకు బిల్లులు ఇచ్చేవారని తెలిపారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి బిల్లులు సక్రమంగా అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పంపనూరు నగరవనం నందు మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ కూడా ముఖ్యమే అన్నారు. కార్యక్రమంలో వనసంరక్షణ సమితి ప్రెసిడెంట్ సుభద్రమ్మ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శ్రీకాంత్ పంపనూరు సర్పంచ్ ఎర్రిస్వామి, అటవీ శాఖ సిబ్బంది అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వడ్డే రమాదేవి చేతుల మీదుగా ప్రభుత్వ సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ



కూడేరు, జూన్ 11 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని చోళసముద్రం గ్రామంలో బుధవారం రోజున సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజు చేతుల మీదుగా గ్రామ సచివాలయం నందు ప్రభుత్వ సబ్సిడీ వేరుశెనగ విత్తనాలును పంపిణి చేశారు. రైతులకు ప్రభుత్వం సరైన సమయంలో విత్తనాలను పంపిణి చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి అలాగే రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రైతులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజు, జెన్నే తిప్పయ్య,ముత్యాలప్ప, పాండు, బోయ విష్ణు చంద్రబాబు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మేపల్లి కళ్ళు మడి గ్రామపంచాయతీల రైతులకు సబ్సిడీ వేరుసెనగ విత్తనం పంపిణీ కార్యక్రమము



శింగనమల, జూన్ 11 (అనంత ప్రభ )
సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు గుమ్మేపల్లి కళ్ళు మడి గ్రామపంచాయతీల రైతులకు విత్తన వేరుశెనగ పంపిణీ కార్యక్రమములో అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిధి దేగల కృష్ణమూర్తి సర్పంచ్ దేగల లలితమ్మ కల్లుమడి సర్పంచ్ పకీరమ్మ ఎంపీటీసీ నల్లప్ప టిడిపి నాయకులు చిట్టి వెంకటరమణ ఆయకట్టు వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ బాలిరెడ్డి డి మల్లికార్జున జి శ్రీనివాసులు గణేష్ గోవర్ధన్ రెడ్డి డీలర్ కంబగిరి గవ్వల మల్లికార్జున శేఖర్ సచివాలయ అధికారులు పంచాయతీ సెక్రెటరీ లీలావతి నాగరాజు ఆర్ బి కె నవీన్ ఓబిరెడ్డి విజయలక్ష్మి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులు చలో వ్యవసాయ కమిషనర్ రేట్




ఉరవకొండ, జూన్ 11 (అనంత ప్రభ)
జిల్లాలోని ఉరవకొండ నియోజకవర్గం కౌలు రైతులు విజయవాడలోని వ్యవసాయ కమిషనర్ రేట్ తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకుడు వెంకటేశులు మాట్లాడుతూ కౌలు రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై పోరాటాలకు సిద్ధమయ్యామన్నారు. రైతుల కౌలు రైతులకు అందవలసిన ప్రభుత్వ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. యూకేడి ఫోటో రైట్ అప్: విజయవాడకు తరలిపోయిన కౌలు రైతులు

## మాజీ సీఎం కాన్వాయ్ పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి



ఉరవకొండ, జూన్ 11 (అనంత ప్రభ)
ప్రకాశం జిల్లాలోని పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించడానికి వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ పై చెప్పులతో, రాళ్లతో దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బసవరాజు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాఎస్పీ వెంటనే వారిని గుర్తించి అరెస్ట్ చేయాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లోరాష్ట్ర ప్రభుత్వం పొగాకు రైతులను ఆదుకోవాలన్నారు.

## నేడు మ్రోగనున్న బడి గంట




యాడికి, జూన్ 11(అనంత ప్రభ)
నేటి నుండి బడిగంటలు మ్రోగనున్నాయి. వేసవి సెలవులు ముగిసి విద్యార్థులు మళ్ళీ పాఠశాలకు వెళ్లాల్సిన సమయం వచ్చేసింది. వేసవి సెలవులతో నిర్మానుషంగా మారిన పాఠశాలలు నేటి నుంచి కళకళలాడనున్నాయి. వేసవి సెలవుల్లో హాయిగా ఆనందంగా గడిపిన చిన్నారులు ఇక భుజాన బ్యాగులు వేసుకొని బడికి వెళ్లే సమయం ప్రారంభమైంది ఇప్పటికే పిల్లలు తల్లిదండ్రులు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన స్టేషనరీ బ్యాగులు టిఫిన్ బాక్సులు తదితర సామాగ్రి కొనుగోళ్లతో బిజీ అయిపోయారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులందరూ కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుందాం

## ఫారం పాండ్ లకు భూమి పూజ చేసిన ఎంపీడీవో వీర్రాజు



యాడికి, జూన్ 11(అనంత ప్రభ)
యాడికి మండలంలోని పెద్ద పేట గ్రామంలో బుధవారం ఫారం పాండ్ లకు యాడికి ఎంపీడీవో వీర్రాజు భూమి పూజ చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఫారం పాండ్ పనులను చేపట్టిందని, వీటి వలన రైతులకు నీటి నిల్వలు ఉండి అవసరమైన సమయంలో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం వేములపాడు గ్రామంలో పశువుల నీటి తొట్టెను కూడా ప్రారంభించారు. ఈ నీటి తొట్టెల వలన మూగజీవాలు దాహం తీర్చుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మద్దిలేటి, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు